ChimataMusic.com
Patha Patala Parnasala

# రాగం తీసే కోయిలా.. కోయకు గుండెలు తీయగా

చిత్రం: నాగమల్లి (1980)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: రాజన్-నాగేంద్ర

గీత రచయిత: వేటూరి

---

పల్లవి:

రాగం తీసే కోయిలా.. కోయకు గుండెలు తీయగా..

రాతిరి వేళల రగిలే ఎండలా

బాసలెన్నొ చేసుకున్న ఆశే మాయగా

బాసలెన్నొ చేసుకున్న ఆశే మాయగా

ChimataMusic.com
Patha Patala Parnasala

పిలవని పిలుపుగా.. రాకే నీవిలా

రాగం తీసే కోయిలా.. కోయకు గుండెలు తీయగా..

రాతిరి వేళల రగిలే ఎండలా

చరణం 1:

జంటనే ఎడబాసిన.. ఒంటరి నా బ్రతుకున..

మల్లెల.. సిరివెన్నెల.. మంటలు రేపగా

వయసుల నులివెచ్చని.. వలపుల మనసిచ్చిన

నా చెలీ.. చలి వేణువై వేదనలూదగా

తొలకరీ పాటలే.. తోటలో పాడకే.. పదే పదే పదే పదాలుగా

రాగం తీసే కోయిలా.. కోయకు గుండెలు తీయగా..

రాతిరి వేళల రగిలే ఎండలా

<u>చరణం 2:</u>

పగిలిన నా హృదయమే.. రగిలెనే ఒక రాగమై

అడవిలో వినిపించిన.. ఆమని పాటగా

అందమే నా నేరమా? పరువమే నా పాపమా?

ఆదుకోమని చెప్పవే.. ఆఖరిమాటగా

గుండెలో మురళిని.. గొంతులో ఊదకే.. పదే పదే పదే పదాలుగా

రాగం తీసే కోయిలా.. కోయకు గుండెలు తీయగా..

రాతిరి వేళల రగిలే ఎండలా

ChimataMusic.com

Patha Patala Parnasala